చిన్నకథ

మిథ్యా బింబం

పాసాయి తప్పటడుగులు వేసుకుంటూ దగ్గర కొచ్చింది. రెండు బుగ్గలూ పున్నమినాటి తంబకమాసులా వున్నాయి. కళ్లు రెండూ రేడో వేదాంత భాషతో మాట్లాడాయి. పాసాయిని ఆకర్షించిన వస్తువేదో నాకు బాగా తెలుసు. పోయిన గంటక్రితం కొన్న స్లేట్ బొమ్మ. దాన్ని చేత వుంచుకుని వెనక వున్న సీటును ఆటూ యిటూ తిప్పుతుంటేనల్లటి కళ్లు, చేతులు విచిత్రంగా కదలుతున్నాయి. ఆ నింతను చూడ్డానికే పాసాయి నా ముందర వచ్చి కూర్చుంది. చూరంగా పాట్కు రేడియో గుక్క తిప్పుకోకుండా సంగీతం అలాపిస్తోంది.

''బొమ్మ కావాలా?'' అడిగాను.

అవునన్నట్టు తల వూగించింది. రేడియో ట్రోపీ తరువాతగా కదులుతి. ఏదైనా వస్తువు ప్రాణం నాలో తెరలు తెరలు లాడింది.

ఎంటుకో ఏమో వుంది. అంతేకాదు. ఆ మొహం చూస్తుంటే ఇదివరకు ఎక్కడో చూసిన గుర్తులు కనిపించాయి. బొమ్మ అందుకుని కాళ్లేసు నింతగా చూసి నవ్వింది. చేరువీరకు నిలిచింది. చివరకు బొమ్మ పళ్లూ, చేతులూ కదిలించే విధానం చూపించాను.

అయితే ఇంక వర్ణం మనం అందే పాపాయి జూశాను. చూరంగా కూర్చుంది. లుప్తం కుప్పలా ఒకర్నొకళ్లు నెమ్మదిస్తున్నారు. రాత్రి సగటూ ఒకర్నొకళ్లు నెమ్మదిస్తున్నారు. కాలంగానేనూ గగనమంతా ఏర్పడింది. నేనూళ్లు దీర్చుకొని వస్తున్న సూర్యకాంతి ఆకాశ చిత్రాల్ని స్పృశించింది. ఏదుగులా పొలమారు అమ్మాయిలకూ పున్న దేవులా పొలమారు ఏమో పక్షిలా ఉయలూగాను.

నేనుక్కునే నెమ్మదిగా లేచినాను. పాపాయి కన్ను పడలేదు. అవును—ఆ బొమ్మకోసం నువ్వు నూరాంపేసి స్థంభుంది. కూసాలు పొమ్మకోసం పెట్టుంతా ఎక్కడ వెదుకు?

'ఈ బొమ్మేదీంత?' అన్న ప్రశ్నలాగా నిన్న తతెత్తి చూశాక్షు, పడ్డ అమ్మాయి—కాదు—శకుంతల నిలబడి వుంది. అప్పుడుతో కనుబొమ్మలు కదిలాయి.

''అరే!...మీరా?...బాగున్నారా?' అని కుశ ప్రశ్న వేసింది.

'ఆ...మీకు కూడా యిక్కడే వుంటున్న దన్న మాట! మీకు తెలుసుగా! నేను స్టేట్ బ్యాంకులో వుంటున్నా—ఈ పాపాయి....

శకుంతల మంచిపోసం వివరింది. చిన్న గాలి వీస్తే ఆమె కళ్లు నగధ మూతపడి ఎంత సోయగాన్ని ప్రసరించాయి. అవును! ఈ సౌందర్యమే సమస్యలోనేగా నేను మునిగి మానసిక వ్యథలో బాధ పడింది!

'అవును మా అమ్మాయి తెలియక మీ బొమ్మ తీసుకు వచ్చేసింది. ఎక్కడదేనని గడ్డించి అడిగేసరికి ఏడుపు లంకించుకుని మీ వైపు మేం చూపెట్టింది. మీరేమీ అనుకోకండి.'

'అమ్మ తొంగా! నాకే టోపీ వేశావా?'

'పోనీ నువ్వే దొంగ!' అంటూ సమాధానం యిచ్చింది పాపాయి.

'అమ్మా! మీ యమ్మాయి దణాయింపూర్ మిమ్మల్ని మించేట్టుంది. అవును! మీ ప్రజ్ఞ రాకపోతుందా?' అంటూ నవ్వాను. ఆమె కూడా నకనక నవ్వింది. ఆ మాటల్లో అంత సత్యం వుందని కాదు. మా యిద్దరి హృదయాల్లోనూ గడచిన కాలపు సంఘటనలు తళుక్కుమని వుండాయి.

మా నవ్వు చూసి దూరంగా కూర్చున్న శంకరం ఏమీ అర్థంకాక దగ్గర కొచ్చాడు.

'ఓ! నువ్వా! ఏమిట్రా శకుంతల యిలా విరగబడి నవ్వుతూందనుకున్నాను' అతను కూడా క్షేమం విచారించాడు.

అయిదు నిమిషాలు నిశ్శబ్దంలో కలిసిపోయాయి. మాట్లాడుకోటానికి ఏమున్నాయి కనక?

'ఏమనాటు ఏమా యింటికి రావోయ్! మనం కలుసుకున్న నాలుగేళ్లు కావస్తుంది కదా! మన మిత్రుల్ని పరిచయం లడగాలని వుంది. ఇప్పుడే మాట్లాడుతూ కూర్చుందును. కాని అర్జంటు పని వుంది.' అంటూ పాకెట్ డైరీతోంచి వాగితం చింపి అడ్రసు రాసివ్వాడు. 'అప్పట్లు నిల్చుండి అమ్మాయి పుట్టిన రోజు-భోజనానికి మర్చేయకుండి. ఏదో మాటవరసకు కనబడ్డానను కోకండి. తప్పకుండా రండి' అంది.

సరేనని తలవూపాను.

'మామయ్యకు టా—టా చెప్పు' అనగానే పాపాయి చేతులు వూపింది. అంతే ముగ్గురూ కదలిపోయారు. నేరేడిపండికి జారుతున్న చీకటిలో క్రమంగా అణువంతైనా కనుచూపుమేర దూరం దాటిపోయారు.

శకుంతలదు ఆ ప్రశ్నకు సమాధానం చెప్పకుండా సంధేహ నివృత్తి చేసుకుందా మనుకున్నాను—కాని ఆవరోశం చెర్రైంది కాదు.

అయిదేళ్ల క్రితంటి శకుంతల మనఃఫలకం మీద నిలిచింది.

* * * *

మ్యూజియం స్థానం సరిగ్గా ఫలితాలు అందిచ్చి పాంచ రోజులు మారాయంటే కెమెరాగా భారీగా వున్న వైభవాలూ సీతాపతిగారు సకుటుంబంగా దిగారు. ఆయన కుమార్తె శకుంతల.

వచ్చిన మర్నాడే నాన్నగారితో తన్ను తాను పరిచయం చేసుకున్నారు. ఆయన పూర్వులకు పూర్వం. మద్రాసులో ఈ కంపెనీలో మంచి స్థితిలో వుండేవారు. కాని ఆ కంపెనీ హఠాత్తుగా దివాలాతీసి జీవనాధారం లేకుండా చేసింది. చివరకు తమ్ముడ్ని చదువుకోసం తమ్ముడ్ని ఇప్పుడు కాలేజీలో చేరాలట్లోంది. కుటుంబపు పరిస్థితులు తెలియకుండా కూడా పరిస్థితిని తెలుసుకుని తమ్ముడ్ని పంపుతారట. నేను చిల్లి నవ్వుసాళ్ళు పెట్టుకున్నట్లేదట—ఆమె వ్యథ నాస్థితిపై నిలబడి చదువు వెలగదేసుతుందట.

శ్రీ అన్. యం. చిదంబరం

'నీకేమయ్యా! పాపాలమీద పంట వస్తోంది. కాలమీద కాలు వేసుకుని పీకేదాకా తిని కూర్చుంటావు. ఏమైనా చేస్తావు' అని సీతాపతిగారు అనకపోయినా మనుషులో అనుకుని వుంటారనే నా విశ్వాసం.

ఎలాగైతేనేం శకుంతల పంతం నెగ్గింది. ఆర్నెల్లవరకే ఆయన మాతురు చదువు తాలూకు భార్యత మహంతగలదని, ఈలోగా ఆమె తన దారి తను వెదుక్కోవాలని ఖచ్చితంగా చెప్పేశారు. శకుంతల అంత ధైర్యంగా ఎలా వొప్పుకుందన్నది కనాటికీ నాకు అర్థంకాని మనస్తత్వపు సమస్య.

మాది సంప్రదాయ సిద్ధమైన కుటుంబం. అందరూ వాస్తుగారి చండశాసనానికి లోబడి వుండవలసినదే. ఆయన్ని ఎదిరించి ఆడాల్లాడటం మంటే ఏధికోళ్లు ఇల్లూ వాకిలీ వదిలేసి బికారిగా నడవవలసున్నమాట. ఆ కట్టుబాట్లలో పెరిగిన నేను ఓ అమ్మాయితో మాట్లాడ్డ స్నేహితం చేసుకోటం అంత సులభతరమైంది కాదని వూహించవచ్చు. అందుచేత సహజంగా పున్న బిడియంతో ఆమెతో నే నెప్పుడూ చొరవచేసి మాట్లాడలేదు. అథవా, అలాంటి తప్పని సరి నప్పుడు ఎలాగో వొకలాగ తప్పించుకోటం అలవాటు. ఎదురెదురు ఇళ్లవాళ్లం. ఎన్నో అవసరాలు—రాకపోకలు వుంటాయి. శకుంతల చాలా సార్లు కాఫీ పొడుం కావాలని, పాలు కావాలని వచ్చింది. ఒకటి రెండు సార్లు తన కర్థంకాని పాఠం విశదీకరించమంది కూడా.



వియత్‌నామ్ రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ హోచి-మిన్—ఆగ్రా వెళ్ళి తాజ్‌మహాల్‌ను చూచినప్పటి ఫొటో

'ఏమంటే! ప్రేమ—ప్రేమని అహోరిస్తారు కుర్రవెధవలు—ఇంటర్లో ఏముంది? లవ్ అట్టి నేత బీరాలు' అని చిదంబరంతో తల భావన- ఏదైనా నారే—అది మాత్రం ఆశ్చర్యాన్ని తెలిగించింది. ఆ పాయింత్రం సిల్కు ఎంపోరియంకు వెడదామని కొంత పైకం తీసుకొచ్చాను.

'తప్పకుండా' అంటూ ఆమె క్యాపలిసిన పైకం యిచ్చాను.

ఈ ఒక్క సంఘటనకు మూలంగా మాసనిసి పరిచయాలు రాసాగాయి. శకుంతల నవ్వుకు మూర్తి దృక్పథంతో చూడాలి. ఆమెకు సాయం చేయటం కేవలం 'ప్రేమ'కు నాందీ వాక్యం అనవచ్చు. శకుంతలతో అవకాశం చిక్కినప్పుడల్లా సంభాషణ పెంచాను. తరచు నా దగ్గరకు వచ్చి ఫిజిక్సు బోధపర్చమనేది.

ఓనాడు సీతాపతిగారు శకుంతలతో సినిమాకు సిద్ధమై నన్ను కూడా రమ్మని ఆహ్వానించటమే తరువాయి—వెంటనే బయలుదేరాను. ఆయన పద్దెని పాలించిన బాల్కనీ టిక్కట్లు తీసుకున్నాను. ఇంక రెండే నిమిషాల్లో హాల్లోనుంటాం.

'సీతాపతిగారూ!' అనుకో ఒ లావుపాటి వ్యక్తి ఆయన భుజంమీద చెయ్యివేసి పలకరించాడు.

'ఓ!...మీరా!.. ఇలా సినిమాకని బయలు దేరాను. మీరు చూడటం తటస్థించలేదను కుంటా—ఇది మా అమ్మాయి.'

'చాలా సంతోషం. మీతో ఓ ముఖ్యమైన విషయం మాట్లాడాలి. అలా వస్తారా?'

ఇద్దరూ దూరంగా వెళ్లి ఏదో గుసగుసలాడుకున్నారు. సీతాపతిగారి మొహంలో ఎక్కడా జీవళళ లేదు. ఏదో ప్రమాదభరితమైన వర్తమానం అంది వుండాలని నిర్ణయించుకున్నాను.

'చూడు నాయనా!...నేను సినిమాకు రావటం మీబుసడదు. అర్జంటుగా ఈనుతో వెళ్లాలి. నువ్వూ అమ్మాయీ కలిసి చూడండి. తిరిగి వెళ్లేటప్పుడు మాత్రం టాక్సీలో జాగ్రత్తగా వెళ్లండి. లోకం కుంచిదికాదు. అర్థమైందా?' అనేసి చక్కగా వెళ్లిపోయారు.

రావోయే తుపాను ఎదుర్కోక తప్పదు. మేం యిద్దరం కలిసి సినిమా చూడటం ఏ కాలేజీ విద్యార్థులనా చూసి గోడలు ఖరాబు చేయవచ్చు. ఆ బాల్కనీ టిక్కట్టు అమ్మేసి హాల్లోకి వెళ్లాం.

సినిమా ముగిసింది. సీతాపతిగారి సంబోధ ప్రకారం టాక్సీ చేసుకుని బయలుదేరాం. ఆయన హెచ్చరికలో బోలెడు అర్థం యిమిడివుంది. నడివీధివేడేసలువైపులనుండి బ్రహ్మాస్త్రాల వరం సరల్ని ఎదుర్కోవలసి వుంటుంది. కుటుంబానికి మచ్చ—టాక్సీ తిన్నగా వచ్చి లెవల్ క్రాసింగు దగ్గర ఆగింది. మెయిలు రావలసి వుండటంవలన గేటు వేసేశారు. టాక్సీ దగ్గరగా వున్న విద్యుద్దీపకాంతి మొహాన పడుతోంది. నే నేదో పాత్ర వేసినట్టు, చిన్న పోలీసులు తరుముకొచ్చినట్టు ఫీలయ్యాను.

మెయిలు నెమ్మదిగా వెడుతుంటే చూస్తున్నా.

'ఏమోయ్! కులాసాగా వున్నావూ' అంటూ శంకరం పలకరించి తన పొడుగాటి మెడను టాక్సీ లోనికి పోనిచ్చి చూసేసరికి పులికిన్నడ్డాను. కాలేజీ కంటకూ బాకాలాంటివాడు. గరల్సు హాస్టల్‌లో ఏ ఎమ్మాయి ఎప్పుడు నిద్రపోలేదని, ఎప్పుడు ఏ పాఠం చదివిందని, ఏ సినిమా చూసిందని, ఏనాడు ఏ చీర కట్టిందని ఇత్యాది సమాచారాలు బహు గుగగా ప్రచారం చేసేస్తుంటాడు. 'ప్రలో' చేసే బాపతు. నిన్న మాత్రం పడలేదా?

'ఎలా! శకుంతల కూడా వుంటే! ఎలా! మిస్ శకుంతలా! ఏమిటి కబుర్లు? బాగున్నారా?' అంటూ ఏలకరించాడు చిరునవ్వుతో. న్యాయం నా వైపునున్నా పరిస్థితులకు దాసుణ్ణి. ఎదిరించి పోరాడలేను. శంకరానికి జరిగినదంతా వివరించాను. అతను నా గురించి ఏమాంటే ప్రచారమూ చెయ్యనని మాట లిస్తేనుండా 'థీర్ యూరా!' అంటూ కదిలిపోయాడు.

పీకలు పుత్రికాతాడుల మెయిలు వెనక ఓ పొడుగాటి గూడ్సు, ఆ వెనక పాసింజరు, మరో స్పెషలు గ్రేయిను వరసగా వెళ్లాయి.

ఆ రాత్రంతా నిద్ర పట్టలేదు. శంకరం వెయ్యి రాక్షసుల కింద మారాన మనట్టా వృత్యం చేస్తూ, నికటంగా నవ్వుతున్నట్టనిపించింది. ఇది ఆత్మగౌరవానికి సంబంధించిన సమస్య.

మర్నాడుఉదయం శంకరం రూంకు వెళ్ళాను. అతను నా ప్రవర్తన, మనస్తత్వం బాగా తెలిసినవాడు కనుక ఆపాపా లొలగించాలని సంకల్పం.

'రావోయ్!' అంటూ ఎప్పటిలాగే ఆహ్వానించాడు. లవను మరి—కార్యతూరుల అధిక ప్రసంగం చేయరు. నిన్న జరిగినదంతా వివరించటోయాను.

'నాన్సెన్స్—అదంతా సిల్లీ—దీంట్లో తప్పేముంది? నిన్న నే నెరగనట్రా! ఒకవేళ నిజంగా నువ్వు శకుంతలకోసం పాకులాడితే మాత్రం నాకేం పోయింది? ఇంక ఆ విషయం ఎత్తకు. నేనింకా స్నానకాండ ముగించలేదు. ఇక్కడే కూర్చో—పావు గంటలో వచ్చేస్తాను. తరువాత ఇద్దరం కలిసి కాంటీన్‌కి పోదాం. మా అమ్మ మూడు రోజులు కాజువల్ లీవు పెట్టింది. నాన్న గారు కాంపు వెళ్ళారు' అంటూ బాత్‌రూమ్‌లో పోయాడు.

శంకరం మాటలు ఎంతవరకూ నమ్మతగ్గవిగా వున్నాయని ఆలోచిస్తూం టేబిలుమీదున్న ఫోటోగ్రాఫ్ ఆల్బం తిరగేశాను. అందులోంచి ఓ ఉత్తరం జారిపడింది. కవరుమీద ఎర్ర సిరాలో 'ఏజెస్టర్డ్—ఎడి.' అని వుంది. ఎడ్రసుమాశాను. సీతాపతిగారికని తేలింది. ముందుగానే నాకు తెలుసు. ఏ విషయాన్నైనా అంత సులువుగా పోలిచ్చేడు. నెమ్మదిగా కవరులోంచి ఉత్తరంతీసి చదువుకున్నాను.

అందులో సీతాపతిగారమ్మాయి శకుంతల ప్రవర్తన సరళ మార్గాన్ని వదలి ముళ్లపాదేలో పడిందని, ఎదురింటబ్బాయితో ఆమె చిత్తం వచ్చినట్టు షికారు చేస్తూందని, ఆమెను వెంటనే అదుపులో వుంచకపోతే తను సీతాపతి గారి పరువు మర్యాదలు గాలిపటంలా ఎగురవేయటానికి కింటిస్తూ వెనుకాడేది లేదని శంకరం ఘాటుగా రాశారు. చివరనూత్రం 'శ్రేయోభిలాషి' అని సంతకం పెట్టారు.

నే ననుకున్నంతా అయింది. మొదట్లో ఆ ఉత్తరాన్ని నా వెంట తీసుకుపోదామను కున్నాను. కాని దానివలన జరిగే ప్రయోజనం వుండదు సరికదా, కోరి కొరివితో నెత్తి గోక్కున్నట్టవుతుంది. గబగబగా ఉత్తరం యదా స్థానంలో వుంచేశాను. ఆ తరువాత శంకరంతో కాంటీన్‌కి వెళ్లి తిన్నగా సీతాపతి గారింటికి వెళ్లాను. ఆయన అరుగుమీద ఏడుక్కుర్చీలో పడుకుని వున్నాడు.

'సీతాపతిగారూ! మీతో ఓ చిన్న సంగతి చెప్పాలనుకుంటున్నాను. మీరు దేవు టపాలో బహుశా ఓ ఉత్తరం రావచ్చు. అందులో చిన్న తుపాను వర్ణించబడివుంది. ఆ ఉత్తరం శంకరం అనే కాలేజీ విద్యార్థి వ్రాసిందని మాత్రం తెలుసు కోండి' అన్నాను.

'అందులో సంగతు లేమైనా నీకు తెలుస్తా?

'నా నోటంట చెప్పలేను. ఎలాగూ మీకదే దేవు లందుతుందిగా.'

ఆ మర్నాడు సీతాపతిగారు సంతకం పెట్టి రిజిస్టర్డు ఉత్తరం అందుకోటం కళ్లారా చూశాను

నేను ఎగిరిగా అయిపోయాను కాని ఏమీ జరగ లేదు. సీతాపతిగారు, శంకరం, శకుంతల అందరూ ఇదివరకటిమాదిరే ఎలాంటి మార్పూ లేకుండ సముఖంగానే ప్రవర్తించారు. పరీక్షలు పూర్తి కాగానే శకుంతలకూ శంకరానికి వివాహం నైభవంగా జరిగింది. ఇంటులో ఏదో నాకర్థంకాని రహస్యం వుందని మాత్రం గ్రహించుకున్నా. శకుంతల నడిగి తెలుసుకోవాలని కుతూహలంగా వున్నా అవకాశం చిక్కిందికాదు. పెళ్లికాగానే ఆమె శంకరంతో వెళ్లిపోయింది.

* * * *

ఆ సంధేహం నన్ను పీడిస్తూనే వుంది. శకుంతల నడిగి వివరాలన్నీ తెలుసుకుందామని ఎదురు ప్రకారం ఆమె యింటికి వెళ్లాను. శకుంతల ఇంట్లోలేదు. వేరొక్కసారికి శంకరంమాత్రం పాపాయితో ఆడుకుంటున్నాడు.

నన్ను చూడగానే 'రావోయ్!' అంటూ ఆహ్వానించాడు. ఏదో తినుండాలాలు నానుంచు వుండాడు.

'శకుంతల దగ్గర్లో వున్న ఓ స్నేహితు రింటికి వెళ్లింది. గంటసేపటిదాకా రాదు. అన్నాడు.

కొంచెంసేపు అనీ—యనీ మాట్లాడుకున్నాం.

'శంకరం! నన్ను చాలాకాలంనుంచి వో మందేహం పీడిస్తోంది. అడగమంటావా?' అన్నాను సంకోచంతో.

'అన్నయిందా' అన్నాడు దెయ్య తమ్ముకుంటూ పాపాయి గట్టిగానే కొట్టి వుంచుంది.

'మనస్సేమీ అనుకోనంటే భావిస్తాను. నేను కొంత అప్పు కూడా చేశాను కనక నువ్వు క్షమించవలసి వుంటుంది కూడా. నువ్వు సీతాపతిగారి పెద్ద రిస్తూ వ్రాసిన ఉత్తరం నేను దొంగతనంగా చదివాను. ఆ తరువాత కూడా ఆయన నిన్ను ఎందుకనహ్యించుకోలేదో నాకాశ్చర్యంగా వుంది.'

శంకరం నా వాక్యం పూర్తికాకుండానే విరగబడి నవ్వనారంభించాడు.

'అయితే అసలు సంగతి నీకు తెలియదన్న మాట. శకుంతల కాలేజీలో చేరినప్పట్నుంచీ సీతాపతిగారు నాకు బాగా తెలుసు. శకుంతల—నేను ఒకర్నొకరు ప్రేమించుకున్నాం. నువ్వు నమ్మినా,నమ్మకపోయినా నేనే శకుంతల స్వయంగా జీతం కడుతూ కాలేజీ చదువు ఎలా కొనసాగించిం దనుకుంటున్నావ్? అదీ సమస్య జవాబు నాకు తప్పించి మరెవరికీ తెలియదు. అదంతా నేనే భరించేవాణ్ణి.'

'అయితే ఇదంతా సీతాపతిగారికి తెలియ దంటావా?'

'ఎందుకు తెలియదు? నీదేతా వున్నా ఓ వ్యక్తి యొక్క విలువలు నిర్ణయించే శక్తి ఆయన కున్నట్టు మరెవరికీ వుండదు. నేను పైకి ఆర్భాటంగా కనిపించినా నా హృదయంలో నిర్మలత్వం వుందని ఆయన మొదట్నే కనిపెట్టేశాడు.'

'అది సరే—కాని మరో సంధేహం.

శంకరం నన్ను నుండుకు సాగనివ్వలేదు.

'అది నాకు తెలుసు. శకుంతల నీ సాయం అర్థించవలసిన లవుసరం ఎందు కొచ్చిందని—అవునా?'

నేను అంగీకార సూచకంగా తల వూగించాను. ఇంతలో శకుంతల వచ్చేసింది. నా ప్రశ్నలు కల కాలం అలాగే వుండిపోతాయేమోనన్న భయం కెట్టించింది. ఆమె వద్దన్నా వినకుండా పావు గంటలో బస్సీ తీసుకొచ్చింది. కాలేజీ విషయాలు సంభాషణలో దొర్లిపోయాయి. సగంలో ఆగి పోయిన ఆ సమస్యను మళ్లీ రంగంలోకి ఎలా తీసుకురావాలో అర్థమైంది కాదు.

కెవ్వుమన్న కేకవిని ముగ్గురం అదరిపడ్డాం. పాపాయి గోడవారగా వున్న టేబిలు మీదకు కుర్చీ సహాయంగా ఎక్కడానికి ప్రయత్నించి కాలుజారి కిందపడింది. తలకు బలమైన గాయాలు తగలాయి. రక్తబంధయటకు బాగా తొంగిచూస్తోంది.

'ఏంచేశావు వచ్చాన' అని నా మనసు చివుక్కుమంది. శంకరం తొందరగా టాక్సీ తీసుకొచ్చాడు. తలుపు తాళంవేసి హాస్పిటలకు బయలుదేరాడు.

'శంకరం! నేను రానా?' అనడిగాను సంకోచిస్తూ.

'సారీ—నిన్ను ఎడ్మిట్ చెయ్యలేక పోయాను—మరోమాటురా' అన్నాడు టాక్సీ పరుగెత్తింది.

పాపాయి కెలాంటి ప్రమాదం లేదని నాకు తెలుసు. కాని నా సమస్య మాత్రం రహదారి లేకుండా బిగుసుకుపోయింది. నాలుగు రోజులు పోయాక వెళ్లాను. తలుపు తాళం వేసుంది. ఇరుగు పొరుగువారి దగ్గర ఆరా తీస్తే పాపాయి కులాసాగా వుందని ఎక్కడో బయటకు వెళ్లారని చెప్పారు. తట్టెడు నిరాశతో తిరిగి వచ్చాను. ఓ ఆదివారం మళ్లీ వెళ్లాను. ఈసారి ఇల్లు మారారని తేలింది. కొత్త ఎడ్రసు అక్కడివాళ్లకు తెలియదు. ఈ మహానగరంలో శంకరంకోసం ఎక్కడని వెతకను? కనీసం అతను పనిచేస్తున్న ఆఫీసు పేరైనా తెలుసుకోకపోవటం నట్టే తెలిసితక్కువ.

నా ప్రశ్నకు నేనే సమాధానం సృష్టించుకున్నా. శంకరానికీ స్త్రీ విద్యమీద నమ్మకంలేదేమో. వాళ్లకు చదువు అనవసరమన్నట్లుగా 'మాకున్నూ వచ్చాడు. బహుశా శకుంతలను ఇంటిదగ్గర చదువుకు స్వస్తి చెప్పకుండ పంపాడు. శకుంతల 'ఏసేమిరా' పిల్లేదని వుంటుంది. ఇద్దరి మధ్యా వైరుధ్యం ఏర్పడి వుండవచ్చు. తత్కారణంగా అతను సాయంచేయడం మాని వుండవచ్చు. ఇలా నేను తార్కిక జ్ఞానంతో సంధేహాలకు సమాధానాలు చెప్పుకోగలను. అవి నూటికి తొంభై పాళ్లు నిజంలో ఏకీభవించవచ్చు. కాని తృప్తి మాత్రం వుండదు.

ఈసారి వచ్చే ఆదివారం ఆ పార్కులోనే కూర్చుని అతనికోసం ఎదురు చూడాలని నిశ్చయించుకున్నా.

రాజస్థాన్‌లోని కోటా చిత్రవస్తు ప్రదర్శనాలయం

రాజస్థాన్‌లోని కోటా చిత్రవస్తు ప్రదర్శనాలయం ముఖ్యంగా ప్రాంతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది హాడోటీ సంస్కృతిలో ఆసక్తులైనవారిని ఇది విశేషంగా ఆకర్షిస్తుంది. ఈ చిత్రవస్తు ప్రదర్శనాలయం బ్రజ్ విలాస్ ఉద్యానవనంనుండి 1951 లో పావా మహలుకు బదిలీ చేయబడింది. చిత్రవస్తు ప్రదర్శనాలయం బ్రజ్ విలాస్ ఉద్యానవనంలో ఉండగా, అందులో ఎక్కువగా స్థాపత్య కళా ఖండాలు మాత్రమే ఉండేవి. ఇటీవల లిఖిత-గ్రంథాలు, వర్ణచిత్రాలు, ఆయుధాలు, దుస్తులు కూడా మ్యూజియంలో ప్రదర్శనకు పెట్టబడ్డాయి. చిత్రవస్తు ప్రదర్శనాలయం ఇప్పుడు అయిదు విభాగాలుగా విభజించబడింది. పురాశిల్ప వస్తువులు, స్థాపత్య కళాఖండాలు, పురాతన బోహ శిలాదృష్టరి శాసనాలు, నాణాలు ఒక విభాగంలో ఉన్నాయి. లిఖిత గ్రంథాలన్నీ ఒక విభాగంలో ఏర్పాటు చేయబడ్డాయి. రాజస్థానీ చిత్రకళ తాలూకు హాడోటీ, జైపూర్, ఉదయపూర్ శైలులకు చెందిన వర్ణ చిత్రాలు వేరొక విభాగంలో ఉన్నాయి. పురాతన కోటా సంస్థానాధిపతులు ఉపయోగించిన ఆయుధాలు, దుస్తులు,ముద్రలు యితర చిల్లర మల్లర వస్తువులు మరొక రెండు విభాగాల కింద విభజించబడ్డాయి.

చిత్రవస్తు ప్రదర్శనాలయంలోని మొదటి అంతస్థులో పురాశిల్ప వస్తువులు—ముఖ్యంగా స్థాపత్య కళాఖండాలు ప్రదర్శించబడ్డాయి. ఒక గది రెండు వరండాలు వీటికోసం ప్రత్యేకించబడ్డాయి. వీటి వాకిలి ఉన్న ఒక చిన్న గదిలో నాణాలు, శాసనాలు అమర్చిబడ్డాయి. ఒక పెద్ద హాలులో వర్ణ చిత్రాలు, దుస్తులు, ఆయుధాలు, ఇతర వస్తువులు ప్రదర్శించబడి వున్నాయి.

రెండవ అంతస్థులో లిఖిత గ్రంథాలు ఉన్నాయి. పుస్తకాలకు చెదలుపడితే పాడైపోయే గది కూడా యిక్కడే ఉంది. చిత్ర వస్తు ప్రదర్శనాలయంలోని పురావస్తు విభాగంలో బాదో నుంచి తెచ్చిన శేషశాయి విష్ణు విగ్రహం, బద్వాసుంచి తెచ్చిన నాలుగు యజ్ఞ స్తంభాలు, సూర్య, విష్ణ్వాది దేవతలకు సంబంధించిన డజన్లకొద్దీ విగ్రహాలు ఉన్నాయి. ఈ స్థాపత్య కళా ఖండాలలో అధికభాగం క్రీ. శ. 8 వ శతాబ్ది, క్రీ. శ. 10 వ శతాబ్ది మధ్యకాలంనాటివి. శాసన విభాగంలో రోహ శిలా పంకాలు లేవుగాని కొన్ని ముఖ్యశాసనాల అనువాదాలుమాత్రం సేకరించబడి ఉన్నాయి. నాణాల విభాగంలో మొగల్ కాలంనాటి నాణాలు కొన్ని ఒక ఫ్రేమ్‌లో అమర్చబడి ఉన్నాయి. రాజస్థాన్‌లో అంతర్భాగమైన మాజీ సంస్థానాల తాలూకు నాణాలు, కొన్ని యిరుగు పొరుగు ప్రాంతాల నాణాలు యిక్కడ సేకరించబడి ఉన్నాయి.

వర్ణచిత్రాలు, లిఖిత గ్రంథాలు

వర్ణ చిత్రాల మందిరంలో ఉదయపూర్, జోధ్‌పూర్ శైలులకు చెందిన అరుదైన వర్ణ చిత్రాలు కొన్ని ప్రదర్శించబడి ఉన్నాయి. హాడోటీ శైలికి చెందిన వర్ణ చిత్రాలు, లిఖిత గ్రంథాలు, స్థాపత్య కళాఖండాలు ఈ మ్యూజియంలో ఆసంఖ్యాకంగా ఉన్నాయి. భాగవత కథలోని దృశ్యాలకు సంబంధించిన వర్ణ చిత్రాలు మొగల్ శకం ప్రారంభకాలంనాటివి. వనితను దృష్ట్యా చూస్తే, అవి జహాంగీరు కాలంనాటివని చెప్పవచ్చును. కోటా, జయపూర్ శైలులకు చెందిన వర్ణ చిత్రాలు కూడా అనేక ప్రదర్శించబడి ఉన్నాయి. వర్ణ చిత్రాలు కాక, ఈ విభాగంలో రకరకాల స్త్రీ, పురుషుల దుస్తులు ఉన్నాయి. కోటా సంస్థానాధిపతుల సాంప్రదాయకమైన దుస్తులు ఇవి. చిత్రవస్తు ప్రదర్శనాలయంలోని ఆయుధాల సంకలనంలో కత్తులు, ఒక వింతరకం తుపాకీ, మధ్యయుగాలనాటి యోధులు ధరించిన కవచాలు మొదలైనవి ఉన్నాయి.

కోటా మ్యూజియంలో అనేక వేల లిఖిత గ్రంథాలు ప్రదర్శించబడి ఉన్నాయి. వీటి తల కాయంతేసి అక్షరాలతో వ్రాసిన వ్రాత ప్రతులు, చక్కని బొమ్మలతో కూడిన వ్రాత ప్రతులు ఎన్నో ఉన్నాయి. ఈ వ్రాత ప్రతులలో కొన్ని సంస్కృతంలో వ్రాసినవి, మరికొన్ని హిందీలో వ్రాసినవి. మతసంబంధ సంగీత శాస్త్రం వరకు గల వివిధానేక విషయాలను గూర్చిన వీ గ్రంథాలు. భగోళ శాస్త్రం, యంత్రాలకు సంబంధించిన గ్రంథాలు కూడా కొన్ని ఉన్నాయి.

ఈ లిఖిత గ్రంథాలలో రెండు అరుదైన భాగవత ప్రతు లున్నాయి. ఈ ప్రతులో ఒక దానిలో ప్రతి పుటలోను మనోజ్ఞమైన వర్ణ చిత్రాలు ఉన్నాయి. రెండవ ప్రతిలో బంగారు నగిషీపని చేయబడింది. ఇది చాలా చిన్న చిన్న అక్షరాలలో వ్రాయబడి వుంది.

"రక్తాక్షి" కావ్యం ఆవిష్కరణోత్సవం

పిఠాపురం, ఫిబ్రవరి 15—శ్రీ సోమసుందర్ రచిత "రక్తాక్షి" కావ్య ఆవిష్కరణోత్సవం నిన్న కోపల్లె శివకామేశ్వర్రావుగారి అధ్యక్షతను జరిగింది.

సభా ప్రారంభంలో శ్రీయుతులు కోపల్లె శివకామేశ్వరరావు, మొక్కపాటి నరసింహశాస్త్రి, సోమసుందర్, పి. నారాయణరెడ్డి, రాంషా, శశాంక గార్లను దుశ్శాలువలతోను, తండ్రి తాంబూలాదులతోను సత్కరించారు.

"రక్తాక్షి" కావ్యంపై శ్రీయుతులు విశ్వనాథ సత్యనారాయణ, డాక్టర్ కొత్తపల్లి వీరభద్రరావు, డాక్టర్ యస్. వి. జోగారావు, పిల్లలమర్రి పినవీరయ్య, కె. వి. రమణారెడ్డి ప్రభృతులు పంపిన ప్రశంసా పత్రాలను చదివి వినిపించారు.

శ్రీ పి. నారాయణరెడ్డి కావ్యాన్ని ఆవిష్కరించారు.

శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రి, శ్రీ శశాంక, శ్రీ రాంషాగార్లు ఉపన్యసించారు.

అనంతరం శ్రీ దోసపర్తి వెంకటరమణ (రమణశ్రీ) 'రక్తాక్షి' పై తాము వ్రాసిన ప్రత్యేక సమీక్ష చదివారు. శ్రీ ఉప్పులూరి వీరరాజాగారి ఉపన్యాసానంతరం అధ్యక్షులు ప్రసంగిస్తూ, ఋగ్వేదం నుండి నేటి పిల్లగాయకుని వరకూ ప్రతి ఒకరు పరిసరాల ప్రభావం చేత చలించి, తన భావములతో పరిసరాలను చలింపచేయగలిగి కవులైనారన్నారు.

శ్రీ సోమసుందర్ కృతజ్ఞతాభి వందనాలను అర్పించారు.

సభానంతరం శ్రీ వేణు మాధవగారు తమ బహు పాత్రాభినయం, ధ్వన్యనుకరణాది ప్రజ్ఞలు ప్రదర్శించి సభికుల ప్రశంసలను పొందారు.

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 12—ఇండియా యూరేనియం నిల్వలు దాదాపు 30,000 టన్నులు, థోరియమ్ నిల్వలు దాదాపు 5,00,000 టన్నులు వున్నట్లు అంచనా వేయబడింది.

వీటిలో దాదాపు సగం బీహార్‌లోనే వున్నట్లు ఇటీవల జరిపిన పరిశోధనల వల్ల తేలింది.

నేడు రాజ్య సభలో ప్రధాని నెహ్రూ పై విషయాలను వెల్లడిచేస్తూ, యురేనియమ్, థోరియమ్‌లతో పాటు అణుశక్తి ద్రవ్యాల నిల్వల గురించి అంచనాలు చేయడం 1950 నుంచి జరుగుతున్నదనీ, ఇక ముందు కూడా జరుగుతుందని తెలియజేశారు.

రాజా
(REGD)
హేరాయిల్
మీ సుదీర